క్లుప్తంగా

అక్రమ నిర్మాణాలను నియంత్రించాలి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ పట్టణంలోని రవీంద్రనగర్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే రోడ్డులో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిలుకూరి రమాదేవిశ్యాం పేర్కొన్నారు. మున్సిపాలిటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను నియంత్రించకుండా బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని అన్నారు.

ఇండియా సిమెంట్స్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

మిర్యాలగూడ: దామరచర్ల మండలంలోని వాడపల్లి శివారులో రైతు దారగాని వెంకటేశ్వర్లుకు చెందిన భూమిని ఇండియా సిమెంట్స్ ఆక్రమించేందుకు ప్రయత్నిస్తుందని వెంటనే పరిశ్రమపై చర్యలు తీసుకుని రైతుకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లో బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కోర్టు సైతం వెంకటేశ్వర్లుకు అనుకూలంగా తీర్పునిచ్చినప్పటికీ పరిశ్రమ వారు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

డిండి: టీఎస్‌యూటీఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎనున్నకున్నట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బక్క శ్రీనివాసాచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షుడిగా గండమల్ల రామారావు, ప్రధానకార్యదర్శిగా నారోజు పవన్, ఉపాధ్యక్షులుగా కె.హరిలాల్, సుజాత, కోశాధికారిగా శ్రీనయ్య, ఎఫ్‌డబ్లూఎఫ్ కన్వీనర్‌గా ఎండి. రహమతుల్లాను ఎన్నుకున్నారని పేర్కొన్నారు.

అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో అనధికారికంగా నిర్మిస్తున్న అక్రమ కట్టడాలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం మాజీ కౌన్సిలర్ దైద సోము సుందర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, టీపీఓ సోమయ్యలకు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు.మున్సిపల్ , టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

వైభవంగా ఆంజనేయ స్వామి కల్యాణం

త్రిపురారం : మండలంలోని అంజనపల్లి గ్రామంలో వెలసిన ఆంజనేయ స్వామి కల్యాణం గ్రామస్తుల ఆధ్వర్యంలో పూజారి సురేష్ సమక్షంలో బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఆంజనేయ స్వామికి ఆకుపూజ, అభిషేకం కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గురు స్వాములు నాగయ్య, ఎలమంద, ఆంజనేయ మాలధారులు వెంకటేశ్వర రావు, రేపాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయం తనిఖీ

పెద్దవూర: ప్రభుత్వ మెనూను అమలు చేస్తు విద్యార్థినులకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని మండల విద్యాధికారి తరిరాములు అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని మినీ గురుకులం విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తు విద్యను అందించాలని, పాఠ్య ప్రణాళికలను తయారు చేసి బోధించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా చూడాలని తెలిపారు. అనంతరం ఒకటో తరగతి విద్యార్థినులకు ప్లేట్లు, గ్లాసులు, బౌల్‌లను పంపిణీ చేశారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపాల్ ఇంద్రశీలరాణి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

వరి కొయ్యలను కాల్చవద్దు

గుర్రంపోడు : రైతులు వరి కోతల అనంతరం వరి కొయ్యలను కాల్చకుండా భూమిలో కలియదున్నాలని మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి అన్నారు. బుధవారం చామలోనిబావి గ్రామ రైతు వేదికలో జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల మేలు చేసే కీటకాలు నశిస్తాయని అన్నారు. వరి పంటలో డీఏపీ ఎరువుకు ప్రత్యామ్నాయంగా సూపర్ పాస్ఫేట్, వాడటం మేలని అన్నారు.

అక్రమ నిర్బంధాలు హేయమైన చర్య

హాలియా : లగచర్ల ఫార్మా బాధితులకు అండగా నిలబడి పోరాటం చేస్తే పోలీసులు అక్రమ నిర్బంధాలు చేయడం హేయమైన చర్య అని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ధనావత్ హరి నాయక్ అన్నారు. లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు, మండల నాయకులను బుధవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా బాధితులకు అండగా నిలబడిన వారిని పోలీసులు అక్రమ అరెస్టు చేసినంత మాత్రనా ఉద్యమాన్ని ఆపలేరన్నారు. ఫార్మా కంపెనీ నిర్మాణం కారణంగా కాలుష్యంతో జీవితాలు ఆగమవుతాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ మహిళలపై చేస్తున్న దమనకాండను రాష్ట్ర ప్రజానీకమంతా గమనిస్తోందని ఆయన మండిపడ్డారు. అరెస్టు అయిన వారిలో నాయకులు కొర్ర శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రమేష్ నాయక్ తదితరులు ఉన్నారు.

పింఛన్‌లు పెంచేది ఎన్నడో?

- ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ
- పెంపుపై ఇంకా నిర్ణయం తీసుకోని ప్రభుత్వం
- ఆశగా ఎదురుచూస్తున్న లబ్ధిదారులు



మండలంలో 7420 మంది పింఛన్‌దారులు

పెద్దవూర: అధికారంలోకి వచ్చిన వెంటనే వివిధ వర్గాలకు ఇస్తున్న పింఛన్‌లను పెంచుతామని కాంగ్రెస్ ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల్లో హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి11 నెలలు గడిచిపోయాయి. ప్రభుత్వం ఇప్పటివరకు పింఛన్‌ల పెంపుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఎయిడ్స్, బోధకాల బాధితులు, డయాలసిస్ పేషంట్లకు నెలకు రూ.2016ల పింఛన్‌ను ప్రతి నెలా అందించింది. గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛన్‌లను రూ.5వేలకు పెంచుతామని హామీ ఇచ్చింది. దివ్యాంగుల పింఛన్‌ను రూ.6వేలకు చేస్తామని ప్రకటించింది. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా పింఛన్‌ల గురించి ప్రభుత్వంలో ఎలాంటి చర్చ జరగలేదు. వరుస ఎన్నికలు రావడంతోనే కొంత ఆలస్యం జరిగిందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌లను పెంచాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

పెద్దవూర మండలంలో మొత్తం 7420 మంది పింఛన్‌ను పొందుతున్నారు. వీరిలో 3,488 మంది వృద్ధాప్య, 2804 మంది వితంతువులు, 976 మంది దివ్యాంగులు, 126 మంది ఒంటరి మహిళలు ఉన్నారు. వీరంతా పింఛన్‌ను ఎప్పుడు పెంచుతారో అని ఎదురు చూస్తున్నారు.

నిర్ణయం తీసుకోని ప్రభుత్వం

పింఛన్‌ల పెంపుపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. గత ఫిబ్రవరిలో జరిగిన శాసనసభ సమావేశాలలో కూడా పింఛన్‌ల పెంపుపై బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపులు, ప్రతిపాదనలు చేయలేదు. పింఛన్ల పెంపుపై మార్గదర్శకాలు సైతం విడుదల కాకపోవడంతో పెంపు ఇప్పట్లో ఉంటుందా? లేదా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లు ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ కింద రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్ల వంటి పథకాలపైనే ఎక్కువగా దృష్టి సారించింది. పింఛన్ల పెంపుపై అంతగా దృష్టి పెట్టినట్లు కనిపించడం లేదు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లను పెంచాలని ప్రతిపక్షాలు, లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.

హామీలు అమలు చేయాలి



కాంగ్రెస్ పార్టీ గత శాసన సభ ఎన్నికల్లో పింఛన్‌లను పెంచుతామని హామీ ఇచ్చింది. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తుంది. ఇంకా పింఛన్‌ల పెంపుపై నిర్ణయం తీసుకోకపోవడం దారుణం.

–రమావత్ నక్రునాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కేశతండా

పింఛన్ పెంచాలి



ప్రభుత్వం పింఛన్‌ను ఎప్పుడు పెంచుతుందో అని ఆశగా ఎదురు చూస్తున్నాము. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా పింఛన్‌ను పెంచితే కొంత ఆసరాగా ఉంటుంది.

–కర్నాటి సుజాత, పింఛన్‌దారు, పెద్దవూర

వందరోజుల ప్రణాళిక అమలు చేయాలి

పెద్దవూర: గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశానుసారం పదవ తరగతి విద్యార్థులకు పక్కాగా వందరోజుల ప్రత్యేక ప్రణాళికతో రూపొందించిన తరగతులను నిర్వహించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి (డీటీడీఓ) ఎస్.పి.రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, ఎస్టీ రెగ్యులర్ హాస్టల్‌లను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వర్కర్లకు సంబంధించిన హాజరు పట్టికలు, రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ గిరిజన వసతిగృహాలు, ఆశ్రమ పాఠశాలల్లో పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులకు మెనూను పాటిస్తు రుచితో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఎఫ్‌ఏలు, ఎస్‌ఏల మార్కులను పరిశీలించారు. పలు సబ్జెక్టుల్లో విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. పదవ తరగతిలో పది జీపీఏ సాధించిన విద్యార్థులకు గిరిజన సంక్షేమ శాఖ రూ.50వేల నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట పాఠశాల హెచ్‌ఎం డి.బాలోజీ, వార్డెన్ కొల్లు బాలకృష్ణ, రమేష్, శ్రీను, ఉపాధ్యాయులు కూస్‌రెడ్డి రాంరెడ్డి, షబ్బీర్, బి.కృష్ణ, సంధ్య, డి.శ్రీనునాయక్, సైదులు, శాంతి, రామయ్య, షాహీన్‌బేగం తదితరులు ఉన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డీటీడీఓ రాజ్‌కుమార్

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి



మాట్లాడుతున్న సాయియుజ్ కృష్ణన్

మిర్యాలగూడ: వాహనదారులు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మలక్‌పేట యశోద ఆసుపత్రి న్యూరో సర్జన్ సాయియుజ్ కృష్ణన్ అన్నారు. బుధవారం పట్టణంలో రోడ్డు ప్రమాదాలు వాటి నివారణ, చికిత్సపై ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను, కారులో ప్రయాణించే వారు తప్పకుండా సీట్‌బెల్ట్‌ను ధరిస్తే ప్రమాదాల భారీ నుంచి బయటపడవచ్చన్నారు. విద్యావంతులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరు రోడ్డు ప్రమాదాలపై ప్రజలను చైతన్యపరచాలని అన్నారు. కార్యక్రమంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ప్రఫుల్, ఆసుపత్రి జనరల్ మేనేజర్ చిదుర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

హాలియా : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. కొత్తపల్లి పీఏసీఎస్ ఆధ్వర్యంలో బుధవారం తిరుమలగిరి(సాగర్) మండలంలోని బోయగూడెం, రాజవరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొలుగోలు కేంద్రాల వద్దే అమ్ము కోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రిక్కల మధుసూధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు సత్యం, బాలు నాయక్, నాయకులు బీవీ రమణరాజు, నాగేండ్ల వెంకట్‌రెడ్డి, నెమలి కృష్ణారెడ్డి, అంజి, బిక్ష నాయక్, శంకర్ నాయక్, వంగూరి కృష్ణ ప్రసాద్, లింగారెడ్డి, బిక్షం, కున్‌రెడ్డి లింగారెడ్డి, సాయిరాంరెడ్డి, చల్లా కోటేష్ యాదవ్, సత్యంరెడ్డి, దుర్గారెడ్డి, పుల్లంరాజు, చింతకాయల నర్సింహా, గురువయ్య, దేవోజీ శ్రీను, శ్రీనివాస్, నాగార్జున, శ్రవణ్ యాదవ్, మల్లయ్య యాదవ్, కమతం రవీందర్‌రెడ్డి, రాంరెడ్డి ఉన్నారు.



బోయగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

మాజీ ఎమ్మెల్యే పూజలు

హాలియా : మండలంలోని పేరూర్‌లో స్వయంభూ శ్రీ సోమేశ్వర స్వామి ఆలయాన్ని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ బుధవారం సందర్శించారు. అయ్యప్ప మాలధారణ చేపట్టిన ఆయన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, మాజీ చైర్మన్ రాయన బోయిన రామలింగయ్య, నాయకులు యడవెల్లి నాగరాజు, గోపనబోయిన పుల్లయ్య, సాంబయ్య, మనాది శంకర్, పసుల శేఖర్, నిరంజన్, శ్రీను, మహేష్, శ్రీనయ్య, రాంబాబు, శ్రీను, వెంకటయ్య, హరి, శోభన్ బాబు, కృష్ణయ్య తదితరులు ఉన్నారు.



పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భగత్

ఆకట్టుకున్న నాటకోత్సవాలు

మిర్యాలగూడ: పులి శేషయ్య స్మారకార్థం పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోగల వెంకటేశ్వరస్వామి దేవాలయ వేదికపై మంగళవారం నాటకోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పాల్గొని మాట్లాడుతూ అంతరించిపోతున్న రంగస్థల నాటకాలను పునర్జీవం పోయాల్సిన బాధ్యత కళాకారులపై ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన నాటకోత్సవాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో బోయపల్లి భుజంగరావు, తడకమళ్ల రామచందర్ రావు, పులి కృష్ణమూర్తి, రామవతారం, పుల్లయ్య, దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు సూదిని వెంకట్ రెడ్డి, కన్నెగుండ్ల రంగయ్య తదితరులు ఉన్నారు.



కళాకారులకు జ్ఞాపికలు అందిస్తున్న రంగారెడ్డి

మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం



మిర్యాలగూడలోని రాజీవ్ చౌక్ వద్ద డ్రైయినేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : మురుగునీరు రోడ్లపై పారకుండా శాశ్వత పరిష్కారం చేయాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో రాజీవ్ చౌక్ వద్ద డ్రైయినేజి పూడీక తీతను పరిశీలించి పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. ఈ సమస్య మళ్లి రాకుండా ఉండేందుకు ఏం చర్యలు చేపట్టాలో తన దృష్టికి తీసుకరావాలని, ఎట్టిపరిస్థితుల్లో మరో సారి పునరావృతం కాకుండా చూడాలన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

మిర్యాలగూడ అర్బన్: నిరుపేదలకు కంటిపరేషన్లు ఉచితంగా చేస్తున్న లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని టీకేవీ రంగాచార్య–రంగనాయకమ్మ మెమోరియల్ లయన్స్ క్లబ్ కంటిస్పత్రిలో ఆపరేష్లు పూర్తి అయిన వారికి ఎమ్మెల్యే దంపతులు కళ్ల అద్దాలు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

మిర్యాలగూడ: పట్టణంలోని అయ్యప్పస్వామి దేవాలయంలో మాలధారణ చేసిన స్వాములకు పట్టణానికి చెందని రైస్ మిల్లర్లు గుడిపాటి నవీన్, బండారు కుశలయ్యల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నూకల వేణుగోపాల్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

డిసెంబర్ 2నుంచి సీపీఎం జిల్లా మహా సభలు

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ పట్టణంలో డిసెంబర్ 2,3,4 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమ్యునిస్టు పోరాటాలు లేకుంటే పాలకులు తమ ఇష్టానుసారంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలన సాగిస్తారన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, కందుకూరి రమేష్, రామకృష్ణ, గోవిందరెడ్డి, వెంకన్న, లింగయ్య, శ్రీనివాస్, కృష్ణ, కాంతారెడ్డి, నాగేశ్వర్‌రావు, నాగేంద్రప్రసాద్, మంగ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

పెద్దవూర: మిర్యాలగూడలో డిసెంబర్ 2,3,4 తేదీలలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు చినపాక లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, నాయకులు ఎస్‌కే బషీర్, దోరెపల్లి మల్లయ్య, తరి రామకృష్ణ, ఎస్‌కే మైనుద్దీన్ పాల్గొన్నారు.

సీపీఎం మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

వేములపల్లి: మిర్యాలగూడలో డిసెంబర్ 2,3,4 తేదీల్లో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మొల్కపట్నం గ్రామంలో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని, వడ్డెగాని సైదులు, ఎలుగబోయిన లింగయ్య, రెమడాల భిక్షం, ఎలగబోయిన నాగయ్య, భారీ వెంకన్న, చిలుకల సైదులు, దాసరి మల్లేశం, కొలిపాక వెంకన్న, ఎల్లయ్య, మంత్రాల మల్లారెడ్డి, లింగయ్య పాల్గొన్నారు.

23న మాదిగల ఆత్మీయ సమ్మేళనం

పెద్దవూర: నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈ నెల 23వ తేదీన నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి మాదిగ, ఉప కులాల ఆత్మీయ సమ్మేళనాకి హాజరై మాట్లాడారు. దేశ అత్యుత్తమ న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని తీర్పు నివ్వడం మాదిగల విజయానికి నిదర్శనమని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు మాలల్లోని కొందరు స్వార్థపరులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న తరుణంలో మాదిగలు ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 23న నల్లగొండ ఎన్‌జీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళనానికి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ సమన్వయ కర్త చింతలపార్టీ చిన్న శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ జాతీయ సమన్వయకర్త మాచర్ల సైదులు, సీనియర్ నాయకులు పులిమాల కృష్ణారావు, ఎంఎస్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆడెపు నాగార్జున, నాయకులు నకిరేకంటి సైదులు, తరి ఏడుకొండలు, నరేందర్, దుర్గయ్య, చంద్రయ్య, దేవదాసు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి :నల్లగొండలో ఈనెల 23న జరిగే మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని, డిసెంబర్ 1న హైదరాబాద్‌లో జరిగే మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని మాల మహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు యేకుల సురేష్ కోరారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ఈ మేరకు కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. గౌరవ సుప్రీం కోర్టు ఎస్సీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేసుకోవచ్చు అని సూచనలు ఇవ్వటాన్ని మాల కులాలు, అంబేద్కర్ సంఘాలు వ్యతిరేకిస్తూ దేశ వ్యాప్తంగా ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేడిపల్లి శేఖర్, జాగతి శ్రీను, జాగతి జనార్ధన్, చేపూరి కార్తీక్, అనిమల్ల యాదయ్య, నాగటి యాదయ్య, చేపూరి రాజేష్, యేకుల రాజు, అభిషేక్ పాల్గొన్నారు.



పెద్దవూరలో మాట్లాడుతున్న కొండేటి మల్లయ్య



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జయప్రదం చేయాలి

త్రిపురారం : నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కాళశాలలో ఈ నెల 23న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలె రవి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు బొజ్జ పుల్లయ్య మాదిగా పిలుపునిచ్చారు. బుధవారం నిడమనూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో చిన్న శ్రీరాములు, మాచర్ల సైదులు, శ్రీనివాస్, ఇరిగి శ్రీశైలం, నకిరెకంటి సైదులు, బొజ్జ చిన్న, శ్రీను, చిత్రం మల్లయ్య, ప్రభాకర్, మాతంగి సిద్దయ్య, అలంపల్లి మైసయ్య, తరి ఏడుకొండలు, ఆకారం వెంకి, మాసారం వెంకన్న పాల్గొన్నారు.

హాలియా : జిల్లా కేంద్రంలో ఈనెల 23 న నిర్వహించనున్న మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య పిలుపునిచ్చారు. బుధవారం హాలియా పట్టణం లోని ఆర్‌అండ్‌బీ అతిధి గృహంలో ఆ సంఘం నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణను సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీలకతీతంగా మాదిగలంతా ఏకమై వర్గీకరణకు వ్యతిరేకంగా చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఎమ్మార్పీఎస్ మండల సమన్వయకర్త నకిరెకంటి సైదులు మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు చిన్న శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మాచర్ల సైదులు, యడవెల్లి సోమశేఖర్, బందిలి పెద్ద సైదులు, బూడిద విజయ్, సైదులు, ఊర వెంకటయ్య, గార్లపాటి శేఖర్, ఇరిగి రామయ్య, పేర్ల బాలు, ముదిగొండ వెంకటేశ్వర్లు ఉన్నారు.

నేడు మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలో గురువారం మండల స్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాలను జేవీవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గుత్తికొండ సుదర్శన్‌రెడ్డి, రాఫెల్ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామీణ పేద విద్యార్థులకు సులభమైన శైలీలో మౌలిక ఆధునిక విజ్ఞాన శాస్త్ర అంశాలని పరిచయం చేసేందుకు జేవీవీ బాలల సైన్స్ మాస పత్రిక విద్యార్థి చెకుముకిని నడుపుతుందన్నారు. సమాచారం కోసం సెల్ నంబర్లు– 9848828288, 9908290911ను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు కోలా శ్రీనివాస్, ఉస్మాన్‌అలీ, రమణారెడ్డి, మధుసూదన్, ప్రభాకర్, ప్రభాకర్ రెడ్డి, రాంబాబు, సోమేష్, వెంకటేశ్వర్లు, యుగేందర్ తదితరులున్నారు.

అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

మిర్యాలగూడ : లగచర్ల ఫార్మా గిరిజన బాధితులను పరామర్శించేందుకు వెళ్తున్న తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ముడావత్ ధర్మానాయక్, శ్రీరాములునాయక్, వెంకటరాములు, శోభనాయక్‌లతోపాటు మరో 30 మందిని వాడపల్లి పోలీసులు మంగళవారం ముందస్తు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

ముందస్తు అరెస్టులు

మిర్యాలగూడ టౌన్ :చ లో లగచర్ల కార్యక్రమానికి గిరిజనులు వెళ్లకుండా ఉండేందుకు మిర్యాలగూడ రూరల్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంర్భంగా ముందస్తుగా అరెస్ట్ అయిన గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి కోటియా నాయక్ మాట్లాడుతూ అధికారులపై దాడులు నేపంతో అమాయక గిరిజనులను అక్రమంగా అరెస్ట్ చేయడం విడ్డురంగా ఉందన్నారు. అరెస్ట్ అయిన వారిలో గిరిజన నాయకులు రవీందర్‌నాయక్, రాజు నాయక్, వెంకటేష్‌నాయక్, రామారావునాయక్ ఉన్నారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో నేత్ర దానం

మిర్యాలగూడ అర్బన్: వాసవీ క్లబ్ ఆర్‌సీ సామ శ్రీనివాస్ తండ్రి సామ కృష్ణమూర్తి బుధవారం మృతిచెందారు. కుటుంబ సభ్యుల అనుమతితో ఆయన నేత్రాలను డైమాండ్ నేత్ర నిధికి అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు మిట్టపల్లి విజయ్‌భాస్కర్, ఉప్పల విద్యాసాగర్, సామ శ్రీధర్, ఊటుకూరి శ్రీనివాస్, గట్టు వెంకటేశ్వర్లు, పవన్ కుమార్, మందాలపు శ్రీనివాస్, భవిరిశెట్టి మదు, రామలింగయ్య పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయండి

మిర్యాలగూడ: నార్కట్‌పల్లిలో ఈనెల 24న నిర్వహించే టీఎస్‌యూటీఎఫ్ 6వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని బకల్‌వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి కోరారు. బుధవారం స్థానిక బకల్‌వాడి జెడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా మహాసభల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.. కార్యక్రమంలో కోడిరెక్క జయరాజు, సాజిద్‌అలీ, శివ, నెహ్రూ, మక్బా, అజ్మత్‌ఖాన్, శ్రీనివాస్, రహీం, మాధవి, శ్రీదేవి, శైలజ, ఉదయ్‌కుమార్, గిరిజ, దయాకర్‌రెడ్డి, చిన్నయ్య, జియావుద్దిన్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ అర్బన్: నార్కెట్‌పల్లిలో ఈ నెల 24న నిర్వహించబోయో టీఎస్ యూటీఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం కార్యదర్శి మోర్తాల శ్రీనివాస్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని బకల్‌వాడి పాఠశాలలో మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లా మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు ఎ.కరుణాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కోడిరెక్క జయరాజు, సాజిద్ అలీ, నాయకులు శివ, నెహ్రు, శ్రీనివాసరావు, మాదవి, శదేవి, రహీం, ఉదయ్‌కుమారి, గిరిజ, దయాకర్ రెడ్డి, చిన్నయ్య, జియావుద్దిన్ పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

సెల్ ఫోన్‌కు బానిసై జీవితం నాశనం చేసుకోవద్దు

త్రిపురారం : విద్యార్థులు సెల్‌ఫోన్‌కు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని ఎంఈఓ రవి నాయక్ సూచించారు. అంతర్జాతీయ బాలల దినోత్సవంలో భాగంగా బుధవారం మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో ముచ్చటించారు. పదవ తరగతి పరీక్షలకు నిత్యం సన్నద్ధం కావాలని, లక్ష్యంతో చదువుకోవాలన్నారు. కార్యక్రమలో ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, స్వామి, లక్ష్మీ, మాలోతు దశరథ నాయక్, ఘాన్సి, విజయ లక్ష్మీ, నరేందర్, శ్రీనివాస్, తరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎంఈఓ రవి

సంక్షిప్త సమాచారం

జక్కుల జంగమ్మ మృతి బాధాకరం

చింతపల్లి: మండల పరిధిలోని గడియ గౌరారం గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల వెంకటయ్య తల్లి జక్కుల జంగమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసన సభ్యుడు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం గడియ గౌరారం గ్రామంలో జంగమ్మ మృతి దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.అనంతరం జంగమ్మ కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు. ఆయన వెంట రమావత్ తులిసిరమ్,వరికుప్పల వెంకట్రాములు, శ్రీనివాస్, అర్జున్,చిన్న జంగయ్య,రాజశేఖర్,తదితరులు ఉన్నారు.

ప్రత్యామ్నాయ ఎరువులు వాడాలి

కొండమల్లేపల్లి : రైతులు వరి పంటలో డీఏపీ ఎరువులకు బదులుగా ప్రత్యామ్నాయంగా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎరువులను వాడాలని కొండమల్లేపల్లి ఏఓ జానకిరాంగ సచించారు. బుధవారం ఆయన స్థానికంగా రైతులతో మాట్లాడుతూ సింగిల్ ఫాస్పెట్(ఎస్‌ఎస్పీ), పొటాష్(ఎంఓపీ) వంటివి వాడుకోవాలని సూచించారు. డీఏపీకి ప్రత్యామ్నాయంగా 20:20:0–13, 14: 35:14, 10:26:26 ఎరువులను వాడుకోవాలన్నారు.

రావుల ఎల్లయ్య మృతికి నివాళి

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండలం వర్ధమానిగూడెం గ్రామానికి చెందిన రావుల ఎల్లయ్య మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం వర్ధమానిగూడెం గ్రామంలో రావుల ఎల్లయ్య భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట రమావత్ తులసిరాం, పిల్లి పరమేష్, నేనావత్ శంకర్‌నాయక్, ఎటెల్లి రాంబాబు, వెంకన్న, అమర్‌సింగ్ తదితరులున్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

గుర్రంపోడు : మండలంలోని పాల్వాయి గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయ 14వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం స్వాముల వారి కల్యాణోత్సవం, గణపతి పూజ, నవగ్రహారాదన, సత్యనారాయణ వత్రాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ రంగరాజు వెంకటేశ్వర్లు, బైరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.